# రమణీయం.. రాములోరి కల్యాణం

- ఊరూరా కనులపండువగా వివాహ ఘట్టం
- అశేషంగా హాజరైన భక్తజనం


మహదేవపూర్(కాళేశ్వరం): మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతున్న అర్చకుడు

శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణం రమణీయంగా జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఊరూరా వేడుకలు కనులపండువగా కొనసాగాయి. అభిజిత్ లగ్న సుముహూర్తాన వేద పండితుల మంత్రోచ్ఛారణలు.. మంగళవాయిద్యాలు.. అశేష భక్తజనం సమక్షంలో వివాహ ఘట్టం అంగరంగవైభవంగా సాగింది. ఈ సందర్భంగా పలు ఆలయాలు, ప్రధాన కూడళ్లు వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో కిక్కిరిసిపోయాయి. పెళ్లి తంతును ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఆత్మకూరు : కల్యాణానికి హాజరైన భక్తులు

# వేడుకల్లో అపశ్రుతి

- వల్మిడి ఆలయంలో గాలి దుమారానికి కూలిన టెంట్లు
- భోజనం చేస్తున్న పలువురికి గాయాలు
- అందుబాటులో లేని అంబులెన్స్
- ప్రైవేట్ వాహనంలో దవాఖానకు తరలింపు


తలకు గాయమవడంతో నేలపైనే చికిత్స పొందుతున్న వాసూరి మారమ్మ


తలకు గాయమైన విద్యార్థిని మారబోయిన మనుశ్రీ


ఈదురు గాలికి కూలిన భోజన టెంట్లు

పాలకుర్తి, ఏప్రిల్ 6: వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. కల్యాణం ముగిసిన తర్వాత భక్తులు భోజనం చేసేందుకు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టెంట్లు గాలిదుమారానికి కుప్పకూలాయి. ఈ క్రమంలో భోజనం తింటున్న భక్తులతో పాటు వేచి ఉన్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. టెంటు కింద ఉన్న చెన్నూరుకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని మారబోయిన మనుశ్రీ మీద ఇనుప రాడ్ పడడంతో తలకు తీవ్ర గాయమైంది. అలాగే వల్మిడికి చెందిన వాసూరి మారమ్మ, పెద్దవంగర మండలం గంట్లకుంటకు చెందిన పాయిలి సంధ్యతో పాటు మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరికి వెంటనే ఆలయ ఆవరణలోని వైద్య శిబిరంలో ప్రాథమిక చికిత్స అందించి పాలకుర్తిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా వైద్య శిబిరంలో కనీసం రోగుల కోసం బెడ్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో గాయపడిన మారమ్మను నేలపైనే పడుకోబెట్టి చికిత్స అందించారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనంలో దవాఖానకు తరలించాల్సి వచ్చింది. అయితే ఆలయ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు గాయాలయ్యాయని బాధితులు తెలిపారు. ఈవోతో పాటు ఆలయ సిబ్బంది గాయపడిన వారిని పట్టించుకోకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏర్పాట్లలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, వారి నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు ఆరోపించారు.


బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో శ్రీనివాస్‌రెడ్డి

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక

రాయపర్తి, ఏప్రిల్ 6: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం జయరాంతండా(ఎస్) గ్రామ పంచాయతీ పరిధిలోని పలు తండాల కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరగా, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, చేరికల కమిటీ మండల చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రేవంత్ సర్కారు 15 నెలల కాలంలో అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు వలస వస్తున్నారని పరుపాటి అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిని తాము కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, భూక్యా సురేందర్, రాథోడ్‌నాయక్, పూస మధు, కర్ర రవీందర్‌రెడ్డి, సంది దేవేందర్‌రెడ్డి, కోల సంపత్, అయిత రాంచందర్, చందు, రామ్‌యాదవ్, చిలువేరు సాయిగౌడ్, జీ ప్రసాద్, ఏ శ్రీనివాస్‌రెడ్డి, టీ సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
Chief Dental Surgeon:
Dr. V. Sridhar Reddy
(Professor) MDS
SHRADDHA DENTAL CLINIC
H.No. 6-2-42/1, Kakaji Colony, HANAMKONDA.
Ph : 0870-2458444, Cell: 8499895096

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
వరంగల్ జిల్లా ప్రజలకు, డాక్టర్స్‌కు, కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
గణేష్ మెడికల్ హాల్
ఇ.నెం. 9-5-85, జె.పి.యన్.రోడ్, వరంగల్.
ఫోన్: 0870-2428361, 9849432840

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
మా వద్ద అన్ని రకముల సర్జికల్ ఐటమ్స్ రిటేల్ అండ్ హోల్‌సేల్ ధరలలో లభించును.
ESWAR SURGICALS
QUALITY SURGICAL INSTRUMENTS
# 7-1-62/1, Opp: Kalyani Hospital, Near Asian Sridevi Mall, HANAMKONDA. Cell: 9866017219, 8897695566

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తినే దైవంగా భావిస్తూ ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న మా తోటి వైద్యులందరికి
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
Dr. SUDHEER KUMAR
పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు
PHC - MALYALA

KAKATHIYA NATURE CURE HOSPITAL
Hunter Road, Warangal. Cell: 9966627208, Ph: 0870-2577592
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించబడును.
B.A.M.S. BNYS

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
SHANTI DENTAL & IMPLANT CENTRE
శాంతి సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
Dr.B.LINGA MURTHY
B.D.S. MI.D.A. (OSMANIA)
Cosmetic Dental Surgeon & Implantologist
Cell: 9030 5252 30
Dr. R.Gopal B.D.S.M.D.S (OSMANIA)
CLINIC: 6-2-1/5, Ground Floor, Gandra Complex, Vijaya Talkies Lane, Near Bus Stand, HANAMKONDA, Warangal.

Alama Abacus
An ISO 9001 : 2008 Certified Organisation
To Make Your Child Genius.. Join with us...
Memory Power, Concentration, Creativity, Visualization, Problem Solving
I to VIII Grade - Online / Offline
Summer Camp (A/C) Start from 21st April
Computer Vision, Game Design, App Making, Critical Thinking, Problem Solving, Data Processing, Introduction of Java Script, Basics of Phython
Learn AI and Coding
Online Classes II to XII Grade
Book a FREE Demo Class
Director: P. NARESH GUPTA M.Sc. M.Ed
9441293699
TELANGANA

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
నర్సంపేట ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, డాక్టర్ మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
డా॥ పి. జాన్సన్ MBBS DCH
పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు
తనూష పిల్లల దవాఖాన
వరంగల్ రోడ్, నర్సంపేట. ఫోన్: 08718-230310

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తినే దైవంగా భావిస్తూ ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న మా తోటి వైద్యులందరికి
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
MBBS., MS., FCD.,
MBBS., DGO, (Obg & Gyn.)
సురక్ష మల్టీస్పెషాలిటి హాస్పిటల్
ప్రసూతి, ఫర్టిలిటి & లాపరోస్కోపిక్ సెంటర్
అపోలో ఫార్మసి ప్రక్కన, హైదరాబాద్ రోడ్, జనగామ.
ఫోన్: 08716-222108, 9701145623

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
ప్రీతి ఫెర్టిలిటి సెంటర్ & ఉమెన్స్ క్లినిక్
అత్యాధునిక వైద్య సేవలు
1. సంతాన లేమి సమస్యలకు ART (IUI, IVF, ICSI)
2. Hysteroscopy
3. Laparoscopy
4. SIS (Saline Infusion Sonography)
Evidence Based Medicine
ప్రీతి కిడ్నీ సెంటర్
సూర్యపేట్ రోడ్, జనగాం
7036600625, 8790554332


వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తినే దైవంగా భావిస్తూ ఎందరికో ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న మా తోటి వైద్యులందరికి మరియు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
ఆధునిక పరికరములతో లాపరోస్కోపి ద్వారా శస్త్ర చికిత్స
- గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ కొరకు పరీక్షలు
- ఆరోగ్య శ్రీ సౌకర్యం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిఇంబర్స్‌మెంట్
- పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి ఆరోగ్య భద్రత
డా॥ బి. సంధ్యారాణి MD, DGO, FCGP
స్త్రీల వైద్య నిపుణులు
లక్ష్మీ నరసింహ హాస్పిటల్
నయీంనగర్, హన్మకొండ.
ఫోన్ : 0870-2531133, 22
LAPAROSCOPIC CENTRE

వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
నర్సంపేట ప్రజలకు, డాక్టర్స్ మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి
వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు
MBBS, DCH (Gold Medilist)
PALS (USA), PGPN (Boston)
Regd. No. 57484
పిల్లల వైద్య నిపుణులు
M.S. (Ortho), DNB (Ortho)
Associate Professor
Regd. No. 50695
ఎముకలు, కీళ్లు, నరముల స్పెషలిస్ట్
న్యూ అమ్మ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
చిల్డ్రన్స్ మరియు ఆర్థోపెడిక్
నర్సంపేట.
అపాయింట్‌మెంట్ : 8919144958

# మళ్లీ బదిలీలలు!

## పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్‌ఫర్‌కు రంగం సిద్ధం

- ఉమ్మడి జిల్లాలో సుమారు 715 మందిపై ప్రభావం
- ఇప్పటికే ఆప్షన్లు తీసుకున్న పంచాయతీ అధికారులు
- ఎమ్మెల్యేల ఒత్తిడి, ఇన్‌చార్జి మంత్రి ఆదేశాల మేరకే..
- గత జూలై నెలలోనే స్థానచలనం
- 'బలవంతపు బదిలీల'పై ఆందోళనలో కార్యదర్శులు



హనుమకొండ, ఏప్రిల్ 6 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. దీంతో ములుగు మినహా మిగతా ఐదు జిల్లాల్లో సుమారు 715 మందిపై ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి కార్యదర్శుల నుంచి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ ఆప్షన్లు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. హనుమకొండ జిల్లాలో సుమారు 127 మంది, భూపాలపల్లిలో 120, వరంగల్‌లో 180, మహబూబాబాద్‌లో 190, జనగామలో వంద మంది బదిలీ కానున్నట్లు తెలిసింది. గత జూలైలోనే బదిలీలు జరిగాయని, మళ్లీ ఇప్పుడు చేయడంపై పలువురు కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉమ్మడి జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేలు తమ మాటను కార్యదర్శులు వినడం లేదని జిల్లా ఇన్‌చార్జికి మొరపెట్టుకోగా, ఆయన ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకు అధికారులు ఈ బదిలీలు చేపడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. నాలుగు నెలలుగా బదిలీల విషయంలో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జి మంత్రి, అధికారుల మధ్య చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం జరుగుతున్నది. ఒకే గ్రామంలో రెండేళ్లకు పైబడి విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శుల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో బదిలీలు జరగనుండడంతో పలువురు కార్యదర్శులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బలవంతపు బదిలీల నేపథ్యంలో కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీ పాలక వర్గాల గడువు ముగిసినప్పటి నుంచి తమ సొంత డబ్బులతో పాటు అప్పులు తెచ్చి అత్యవసర, అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నరగా లక్షల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాగా, పంచాయతీ కార్యదర్శుల బదిలీల విషయమై డీపీవో లక్ష్మీరమాకాంత్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి నుంచి ఆప్షన్లు తీసుకున్నమాట వాస్తవమేనని తెలిపారు.

### బదిలీలకు వ్యతిరేకం కాదు



బదిలీలకు మేము వ్యతిరేకం కాదు. గత ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీ పాలక వర్గాల గడువు ముగిసినప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలనలో పలు అత్యవసర, అభివృద్ధి పనులకు సంబంధించి కార్యదర్శులు సొంత డబ్బులు ఖర్చు చేశారు. ఏడాదిన్నరగా బిల్లులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. పైగా గత జూలై నెలలోనే బదిలీలు జరిగాయి. ఆకస్మికంగా మళ్లీ బదిలీలంటూ ఆప్షన్లు తీసుకోవడంపై పలువురు కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక నియోజక వర్గం నుంచి మరో నియోజక వర్గానికి బదిలీలంటున్నారు. ఇప్పటికే కొందరు తమ కుటుంబాలకు దూరంగా ఉంటున్నారు. నియోజక వర్గం కాకుండా ఒక మండలం నుంచి మరో మండలానికి, అది కూడా పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే బదిలీలు చేపట్టాలని కోరుతున్నాం.

–జనగాని అశోక్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా


దేవునూర్, ముప్పారం ఇనుపరాతి గుట్టలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

## అటవీ భూముల కబ్జాకు కడియం యత్నం

- బీఆర్ఎస్ పక్షాన న్యాయ పోరాటం చేస్తాం
- సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి
- ఇనుపరాతి గుట్టలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ధర్మసాగర్, ఏప్రిల్ 6: ధర్మసాగర్ మండలం ముప్పారం, దేవునూర్ గ్రామాల పరిధిలోని ఇనుపరాతి గుట్టల్లో అటవీ శాఖకు చెందిన భూములను కబ్జా చేసేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి యత్నిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపించారు. ఆదివారం ఆయన ఇనుప రాతి గుట్టలను సందర్శించి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడియం ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయన బిడ్డ ఎంపీ కావ్య, అల్లుడు నజీర్ బినామీల పేరుతో రెండు వేల ఎకరాలు అక్రమంగా దోచుకోవడానికి బుల్డోజర్లతో అడవిని నరికేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నాలుగు వేల ఎకరాల్లో రెండువేల ఎకరాలు బినామీల పేరుతో కలెక్టర్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొని వచ్చి కబ్జా చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, లేకపోతే న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ అటవీ స్థలాన్ని ఎవరు కొన్నా తమ పార్టీ మళ్లీ అధికారంలోనికి వచ్చిన తరువాత వెనక్కి తీసుకొని ఫారెస్టుకు అప్పగిస్తామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నా ఏ ఒక్కరూ పట్టించుకోకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అహంకారంతో కలెక్టర్‌పై ఒత్తిడి తీసుకొచ్చి బినామీల పేర్లతో అడవినంతా దోచుకోవాలని చూస్తున్నారని అన్నారు. కలెక్టర్ ప్రభుత్వ భూములకు పరిరక్షణగా ఉండాలి కానీ ప్రజాప్రతినిధుల చేతిలో కీలుబొమ్మగా ఉండకూదని అన్నారు. ఆరు నెలల క్రితమే ఈ విషయం గురించి తాను మాట్లాడానని గుర్తు చేశారు. ముప్పారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 212 నుంచి 216 వరకు దేవునూర్ పరిధిలోని 403, 404 సర్వే నంబర్లు ఒకవేళ రెవెన్యూ శాఖకు సంబంధించిన సర్వే నంబర్లుగా ఉంటే అవి అడవికి అవతల ఉంటాయని వన్య సంరక్షణ అధికారులు చెబుతున్నారని అన్నారు. అడవిలో ఎటువంటి రెవెన్యూకు సంబంధించిన సర్వే నంబర్లు ఉండవని అన్నారు. మరోసారి రీ సర్వే చేసి రెవెన్యూ నంబర్లు అడవికి బయటే చూపించాలని అన్నారు. అడవిలోకిపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి కర్ర సోమిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్క శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఇంగే రవీందర్ ఉన్నారు.

# అంతా గోల్డ్‌మాల్

- నకిలీ ఆభరణాలకు నాణ్యతా ముద్రలు
- మార్కెట్‌లో హాల్‌మార్క్ ముద్రలపై ప్రకంపనలు
- వాటాలు పంచుతూ ఓ బడా వ్యాపారి బంగారు నగల విక్రయం
- మోసపోతున్న వ్యాపారులు, వినియోగదారులు

Bureau of Indian Standards



వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 6 : చూసిందంతా నిజమైన బంగారం అనుకుంటే పొరపాటే.. ఇప్పుడు నకిలీ ఆభరణాలు.. ప్రమాణాలకు అనుగుణంగా లేని వాటికి కూడా హాల్‌మార్క్ ముద్ర వేసే కేటుగాళ్లు తయారయ్యారు. కొందరు వ్యాపారులు హాల్‌మార్క్ సెంటర్ల నిర్వాహకులతో కుమ్మక్కై నకిలీ బంగారానికి నాణ్యతా ముద్రలు వేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇటీవల ఓ బ్యాంకులో కుదువపెట్టిన బంగారాన్ని పరిశీలించిన అధికారులు అది నకిలీదిగా గుర్తించడంతో వ్యాపార వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ముద్రల విషయంలో తేడాలను గుర్తించిన ప్రతీసారి సెంటర్ నిర్వాహకులు బంగారం వ్యాపార రంగంలో పెద్ద మనుషులతో చర్చలు జరిపి విషయం బయటకు రాకుండా చూస్తున్నారు. తిరిగి యథావిధిగా తమ దందాను కొనసాగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో దాడులు, షాపుల్లో అద్దాలు ధ్వంసం చేసిన ఘటనలే కాకుండా పోలీస్ కేసుల వరకు వెళ్లినప్పటికీ మేనేజ్ చేస్తున్నారు.

### గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం

బంగారం నాణ్యతను క్యారెట్లతో కొలుస్తారు. క్యారెట్ శాతాన్ని బట్టి ఆభరణం ధర నిర్ధారిస్తారు. 22 క్యారెట్ గోల్డ్ ఆభరణంలో 91.6 శాతం అసలు బంగారం మిగిలిన శాతం ఆభరణం పటిష్టత కోసం రాగిని కలిపి తయారు చేస్తారు. అసలు బంగారం పరిమాణం తగ్గిన కొద్దీ ఆభరణంలో నాణ్యత తగ్గడంతో దాని ధర తగ్గుతూ వస్తుంది. ఆభరణానికి వినియోగించిన అసలు బంగారం పరిమాణాన్ని లెక్కకట్టడానికి శాస్త్రసాంకేతికతతో కూడిన లేజర్ టెక్నాలజీని వినియోగించి లెక్కకడతారు. నాణ్యతా ప్రమాణాలు సరిగా లేనప్పటికీ 22 క్యారెట్ నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నట్లు నకిలీ ముద్రలు వేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. ప్రత్యక్ష పద్ధతిలో బంగారు ఆభరణం నాణ్యతను గుర్తించలేని వ్యాపారులు, వినియోగదారులు నకిలీ ముద్రలను నమ్మి మోసపోతున్నారు. నకిలీ ముద్రలు వేసే సెంటర్లకే ఎక్కువ గిరాకీ ఉండడాన్ని పరిశీలిస్తే వాటిని ప్రోత్సహిస్తున్నది కొందరు వ్యాపారులేనన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. నగరంలోని ఓ బడా బంగారు చైన్‌ల వ్యాపారి రెడీమేడ్ బంగారు ఆభరణాలపై డిస్కౌంట్ ఆఫర్ పెట్టి మరీ అమ్మకాలు జరుపుతున్నాడు. మండలస్థాయి వ్యాపారులతో కలిసి నాణ్యతా లోపంలో సగభాగాన్ని ఒప్పందం కుదుర్చుకున్న వ్యాపారులకు వాటాలు పంచుతూ 85 శాతం అసలు బంగారంతో ఆభరణాలను తయారు చేసి నకిలీ ముద్రలతో సింగ్ ఈజ్ కింగ్ అన్నరీతిలో గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం కొనసాగిస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తయారీ ఖర్చులు, తరుగు విషయంలో మాత్రమే డిస్కౌంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. బంగారం ధరపై గానీ, భారంపై గానీ డిస్కౌంట్ ఇవ్వడం చట్ట ప్రకారం నేరం.

## నాడు నిండుకుండలా.. నేడు ఎడారిలా





గత బీఆర్ఎస్ హయాంలో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పది సంవత్సరాలుగా సరైన సమయంలో వర్షాలు కురవడంతో, గోదావరి జలాలు విడుదల చేయడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా దర్శనమిచ్చాయి. కానీ నేడు కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వల్ల ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగుంటి, చెరువులు ఎండిపోయి బీటలు వారి దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని చెరువు ఎండిపోయి బీటలు వారడంతో పంటలు ఎండుతున్నాయి. – జనగామ రూరల్, ఏప్రిల్ 6